


## నేడు శ్రీశైలానికి రానున్న
# ఏపీ సీఎం చంద్రబాబు



- విజయవాడ నుండి సీ ప్లేన్ లో శ్రీశైలానికి రాక
- సీ ప్లేన్ ట్రయల్ రన్ విజయవంతం
- ఏర్పాట్లను సమీక్షిస్తున్న నంద్యాల జిల్లా కలెక్టర్,ఎస్పీ

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు (శనివారం) శ్రీశైలం రానున్నారు.టూరిజం డెవలప్మెంట్ కు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.ఇందులో భాగంగా విజయవాడ నుండి శ్రీశైలానికి సీ ప్లే న్ సేవలను ప్రారంభించనున్నారు. ఒకేరోజు లో విజయవాడ దుర్గమ్మను, శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి మిగతా 2లో

# పతనమైన పత్తి ధర..

- ఆందోళనలో రైతన్నలు..
- కాలయాపన చేస్తున్న సిసిఐ కొనుగోలు కేంద్రం..


యార్డులో విక్రయానికి నిర్వహించిన పత్తి చెక్కులు..

**ఆరుగాలాలు శ్రమించి సాగు చేసిన పత్తి రైతులు కంటతడి పెడుతున్నారు. కర్నూల్ పశ్చిమ ప్రాంత అన్నదాతలు వ్యవసాయంపై ఆధారపడతారు. అయితే సాగు చేసిన పత్తి పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కలిగించడంలో విఫలమైంది. సాగుకు చేసిన ఖర్చులు కూడా రైతుకు రాకపోవడంతో రైతులు కంట కన్నీరు పెడుతున్నారు.. ఆదోని డివిజన్ పరిధిలోని పత్తి రైతుల ఆందోళన పై సూర్యా ప్రత్యేక కథనం..**

**ఆదోని మేజర్ న్యూస్ :** రైతు దేశానికి వెన్నెముక అన్నది ఒకప్పటి మాట.. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు అప్పుడు పాలవుతున్నారన్నది ఇప్పటి మాట. కర్నూలు జిల్లా ఆదోని పక్షిణ ప్రాంత రైతులు దాదాపు పత్తిపై ఆధారపడి సాగు చేస్తారు. అయితే సాగు చేసిన పత్తికి ప్రభుత్వం మద్దతు ధర కల్పించడంలో విఫలమైంది. రాయలసీమలోనే అతిపెద్ద మార్కెట్ అయిన ఆదోని వ్యవసాయం మార్కెట్ యార్డ్ కు పత్తి విక్రయానికి తీసుకువచ్చిన రైతులు కంటతడి పెట్టుకున్నారు.శుక్రవారం వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కింటాలు ద్వారా 7325 రూపాయలు పలికింది. రైతులు మాత్రం ఎకరాకు 20వేల రూపాయలు పెట్టుబడి పెడితే 7300కింటాలు ధర పలకడం ఏమిటని ఆందోళన చెందారు.పెట్టిన పెట్టుబడులు మిగతా 2లో

# తూకాల్లో నొక్కుడు..!

- డబ్బా తూకాలతో కేజి మేరా తొక్కేయడమే
- చిల్లర అడగకూడదు..అది మేము మీ నుండి లాక్కొనే కప్పం
- కానరాని డోర్ డెలవరీ వాహనాలు
- రేషన్ కోసం రేషన్‌షాపుల దగ్గరకు తప్పని నడకా
- కాసులు కురిపిస్తున్న రేషన్ సరఫరా..?

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద మద్యతరగతి ప్రజలు ఆకలితో అల్లాడకుండా, మూడు పూటలా కడుపునిండా భోజనం చేసేలా అనాధి నుండి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేయడం జరుగుతుంది. నిరుపేదలు సైతం అర్ధాకలితో అలమటించకూడదనే ముఖ్య ఉద్దేశ్యంతో, ప్రభుత్వాలు ఎన్ని మారినా రేషన్ దుకాణాల ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేయడంలో ఏనాడూ జాప్యం చేయలేదు. అయితే కొందరు అక్రమార్కులు మాత్రం రేషన్ దుకాణాలను అడ్డం పెట్టుకొని సక్రమంగా రేషన్ సరుకులను సరఫరా చేయకుండా పేదల కడుపులు కొడుతూ వారి ఇష్టానుసారంగా సరుకులను పంపిణీ చేస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కొందరు రేషన్‌డీలర్లు వారికి అడ్డుఎవ్వరు చెప్పేవారు లేకపోవడంతో పేదలకు అందాల్సిన సరుకులను బ్లాక్ మార్కెట్‌కు తరలించి వారి జేబులు కళకళలాడించుకుంటూ పేదల కడుపులు కొడుతున్నారు. మరి కొందరు రేషన్‌డీలర్లు ఏకంగా ప్రజల నుండి చిల్లర డబ్బులను కూడా లాగేసుకుంటూ మీనుండి(ప్రజలు) మేము(డీలర్లు) లాక్కునే కప్పం అనే రీతిలో చిల్లర డబ్బులను సైతం మింగేస్తున్నారు. మిగతా 2లో




## కొత్త అధికారి వస్తే ..
# కబ్జాకోరులకు పండుగ




- నాగులదిన్నె పునరావాసాల్లో అక్రమదారులదే హల్‌చల్
- అసలైన లబ్ధిదారుల పైనే కేసులు
- అక్రమదారులకు అండనిస్తున్న అధికారులు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఆ గ్రామం 2009 వరదల్లో పూర్తిగా నేలమట్టం అయిన గ్రామం.. అక్కడ పునరావాసాలు నిర్మించాలని 85 ఎకరాల భూ కొనుగోలు చేసిన నాటి కాంగ్రెస్ పాలకులు 1951 పట్టాలు (ఇంటినివేస స్థలాలు) కేటాయించారు. అయితే నాడు ఏ లబ్ధిదారునికి అసలు పట్టాలు చేతికి రెవిన్యూ అధికారులు ఇవ్వలేదు. అంతా నకలు పట్టాలు ఉండటం చేత మిగతా 2లో

## పెద్ద ఎత్తున మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి


మహిళా మార్ట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు పెద్ద ఎత్తున మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని సీక్యాంపులో ఏర్పాట చేసిన మహిళా మార్ట్, జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా బజార్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా మార్ట్‌లో మిగతా 2లో

సూర్య



# నేడు శ్రీశైలానికి రానున్న ఏపీ సీఎం చంద్రబాబు

(మొదటి పేజి తరువాయి)

అమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా సీ ప్లే న్ సేవలను అందుబాటులోకి తేనున్నారు.ఈ మేరకు సీఎం చంద్రబాబు విజయవాడ నుండి సీ ప్లేన్ లో శ్రీశైలంకు వచ్చి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకోనున్నారు.

**సీఎం టూర్ షెడ్యూల్ :** విజయవాడ,తాడేపల్లి ఉండవల్లి నివాసం నుండి ఉదయం 10.40 ని,లకు బయలుదేరి ప్రకాశం బ్యారేజ్ కు చేరుకొని 12 గంటలకు సీ ప్లేన్ లో శ్రీశైలానికి బయలుదేరి 12.40ని,లకు శ్రీశైలం పాతాళగంగ ఫ్లోటింగ్ జెట్టి వద్దకు చేరుకుంటారు.అక్కడి నుంచి రోపు వే ద్వారా కాన్వాయ్ వద్దకు చేరుకొని ప్రత్యేక కాన్వాయ్ ద్వారా ఆలయ వద్దకు చేరుకుంటారు. 1.5 ని,ల నుంచి 1:12ని,ల మధ్య శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటారు. అనంతరం 2 గంటల సమయంలో రోపువే వద్ద మీడియా సమావేశం అనంతరం ఆయన తిరిగి సీ ప్లేన్ లోనే విజయవాడ చేరుకుంటారు.

**సీ ప్లేన్ ట్రయల్ రన్ విజయవంతం :** సందర్శకుల సౌకర్యార్థం విజయవాడ శ్రీశైలం మధ్య సీ ప్లేన్ సేవలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు నేడు సీఎం చంద్రబాబు సీ ప్లేన్ లో శ్రీశైలంకు రానున్నారు.అందులో భాగంగా శుక్రవారం విజయవాడ నుంచి శ్రీశైలానికి సీ ప్లేన్ ట్రయల్ రన్ నిర్వహించారు.



శ్రీశైలం డ్యామ్ వద్ద ల్యాండ్ అయిన సీ ప్లేన్

**ఏర్పాట్లను పరిశీలించిన నంద్యాల జిల్లా కలెక్టర్,ఎస్పీ :** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ట్రయల్ రన్‌లో భాగంగా శ్రీశైలం పాతాళగంగ బోటింగ్ పాయింట్‌లో సేఫ్‌గా నీటిపై ల్యాండ్ అయిన సీప్లేన్ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా,జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా,సీఎం కార్యక్రమాల కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు,జెసి విష్ణు చరణ్, ఏఎసెల్ బృంద అధికారులు పరిశీలించారు. అలాగే బోటింగ్ పాయింట్,రోపువే,ఆలయం తదితరాలను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా ఉండాలని,ఎక్కడ ఏ లోటు జరిగిన శాఖపరమైన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.

# తూకాల్లో..నొక్కుడు..!

(మొదటి పేజి తరువాయి)

వివరాలలోకి వెళితే.. నంద్యాల జిల్లా, డోన్ నియోజకవర్గం, ప్యాపిలి మండలంలోని రేషన్ దుకాణాల నిర్వహణ పైన మనం చెప్పుకున్నా, మీరు చదివిన దానికి అక్షర సత్యంగా ప్రజల నుండి బలవంతంగా చిల్లర డబ్బులను వసూళ్ళు చేస్తూ, రేషన్ బియ్యం తూకాలలో వారి నొక్కుడును ప్రజలకు రుచి చూపిస్తున్నారు. ప్యాపిలి మండలం మొత్తం మీద 55 రేషన్ దుకాణాలు, 22882 రేషన్‌కార్డులు ఉన్నాయి. అయితే ప్రతి ఒక్కరు వారి రేషన్‌కార్డు ద్వారా ప్రతినెల రేషన్‌బియ్యాన్ని క్రమం తప్పకుండా తీసుకెళ్తుంటారు.

**తూకాల్లో నొక్కుడు :** రేషన్ బియ్యం తూకాలలో మండలంలో అనేక మంది రేషన్ డీలర్లు ప్రజలకు పంపిణీ చేయాల్సిన దానికంటే ఒక కేజి తక్కువగానే తూకం వేసి మరీ పంపిణీ చేస్తున్నారు. సక్రమంగా ఎలక్ట్రానిక్ తూకం ద్వారా రేషన్ బియ్యం, బ్యాలు, చక్కెరను అందించాల్సిన విషయంలో రేషన్ డీలర్లు వారి నొక్కుడుని ప్రజలకు రుచి చూపిస్తున్నారు. 20 కేజీలు ఒకేసారి తూకం వేయాల్సి ఉండగా, 10కేజీలు ఒకసారి, మరో 10 కేజీలు ఒకసారి తూకం వేస్తూ, అది కూడా కేజీ మేర బరువు ఉండే డబ్బాలలో బియ్యాన్ని తూకం వేస్తూ, ప్రజలకు అందాల్సిన బియ్యంలో ఒక కేజి మేరా తొక్కేస్తున్నారు.

**అదనపు చిల్లర మాకు కప్పం :** మరికొందరు డీలర్లు ప్రభుత్వం కేజి బ్యాలను రూ.67లు, అరకేజి చక్కెర రూ.17లు కేటాయించి, ప్రజలకు సరఫరా చేయాలే ఆదేశాల ఉన్నాయి. అయితే సదరు రేషన్ దుకాణాల డీలర్లు మాత్రం ప్రజల నుండి మరో రూ.3లు బ్యాలు, చక్కెలపై అదనంగా వసూలు చేస్తూ బలవంతంగా ప్రజల నుండి మొత్తం రూ.6లను యమదర్జాగా నొక్కేస్తున్నారు. ఇదేమని ప్రజలు అడిగితే అది మేము మీనుండి అక్రమంగా, అనధికారంగా వసూళ్లు చేసే కప్పంలాంటిది అంటూ అంతే దర్జాగా సమాధానం ఇస్తుండటం కొసమెరుపనే చెప్పవచ్చు.

**జాడలేని డోర్‌డెలివరీ రేషన్ వాహనాలు :** గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన డోన్ డెలివరి వాహనాల జాడ ఎక్కడా కానరావడం లేదు. ఇంటి దగ్గరకే వచ్చి రేషన్ సరుకులను ప్రజలకు సరఫరా చేయాల్సిన వాహనాలు రాకపోవడంతో చేసేదేమి లేక ప్రజలు రేషన్ సరుకుల కోసం రేషన్ దుకాణాల వద్దకు నడకసాగిస్తున్నారు. రేషన్ దుకాణాల వద్ద గంటలు తరబడి వేచి ఉంటూ, డీలర్లు వేసే తక్కువ తూకాల రేషన్‌ను తీసుకుంటు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగానే రేషన్ పంపిణీని ఇంటి దగ్గరకు వచ్చి సరఫరా చేస్తారు అనుకుంటున్న ప్రజలకు కూటమి ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా రేషన్ దుకాణాల వద్దకు నడిచివచ్చి రేషన్ సరుకులను తీసుకునే విధంగా చేస్తుందని ప్రజలు ఊహించలేదు. గంటలు తరబడి రేషన్ దుకాణాల వద్ద వేచి ఉంటూ మరీ ప్రజలు రేషన్‌ను తీసుకెళ్తున్నారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వంపై ప్రజలు నిరుత్సాహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**జిల్లా యంత్రాంగం..పర్యవేక్షణలోపం :** ప్యాపిలి మండలంలో రేషన్‌దుకాణాల నిర్వహకులు ఇంతలా అక్రమాలకు పాల్పడుతూ, ప్రజల నుండి అక్రమంగా అదనంగా డబ్బులు వసూళ్ళు చేస్తున్నప్పటికీ సంబందిత జిల్లా పౌరసరఫరశాఖ యాంత్రంగం మాత్రం పర్యవేక్షణలోపంతో అలసత్వం వహిస్తుందంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వం అందించే రేషన్ సక్రమంగా అందుతుందా, లేదా అనే దానిపై పర్యవేక్షించాల్సిన యంత్రాంగం జిల్లా కేంద్రానికి సుదూరంగా ఉందనో, జిల్లా సరిహద్దు కావడం అనో సదరు పౌరసరఫరాశాఖ అధికారులు మండలం వైపు కన్నెత్తి చూడకపోవడంతో కూటమి ప్రభుత్వంపై, అటు యంత్రాంగంపై మండల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా మండలంలోని ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందే విధంగా ఇటు కూటమి ప్రభుత్వం, అటు జిల్లా పౌరసరఫరా యంత్రాంగం గట్టి చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు కోరుతున్నారు.

# పతనమైన పత్తి ధర..

(మొదటి పేజి తరువాయి)

కూడా రాకపోవడం వారి కష్టానికి కూలి కూడా గిట్టుబాటు కాకపోవడం అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తుంది. యార్డులోని దళారులు పత్తి ధరను కుదించడంతో బోరమంటున్నారు. ఆదోని మార్కెట్ యార్డ్ కు 8960 క్వింటాళ్ల పత్తి విక్రయానికి రాగా కనిష్ట 4 300 ధర కాగా.. గరిష్టంగా 731 ధరను నిశ్చయించారు. ప్రభుత్వం అన్నదాతలను ఆదుకోవాలని పత్తికి మద్దతు ధర ప్రకటించాలని రైతులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

**సీసీఐ కొనుగోలు కాలయాపన :** కేంద్ర ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి రైతులతో కొనుగోలు చేసి మద్దతు ధర ప్రకటించేందుకు అడుగు ముందుకు వేసింది. వారం రోజుల నుండి ప్రారంభమైన కొనుగోలు మాత్రం జరగడం లేదు. రైతులు పంట వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకున్న రైతులతో కొనుగోలు చేస్తామని ప్రకటించారు. సీసీఐ ద్వారా 4 700 రూపాయలు మద్దతు ధర ప్రకటించింది. ఆన్లైన్లో పంట వివరాలు పొందుపరచుకోకపోవడంతో సీసీఐకి విక్రయించేందుకు రైతులు ఆసక్తి కనపరచడం లేదు. నామమాత్రంగా సిసిఐ ప్రారంభమై వారం రోజులైనా ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో రైతుల నుండి కొనుగోలు చేసింది మాత్రం పెద్దగా లేకపోయింది. యాడ్ అధికారులు ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోకపోతే రైతుల కుటుంబం రోడ్లపై పడడం ఖాయమంటూ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త అధికారి వస్తే ..కబ్జాకోరులకు పండగ

(మొదటి పేజి తరువాయి)



కబ్జాలకు గురి అవుతున్న నాగలదిన్నె పుణరావాస కాలనీ

అక్రమార్కులదే హావా నడుస్తుంది.. గత ప్రభుత్వంలో అధికారం అడ్డుపెట్టుకుని నాయకులను మభ్యపెట్టి ఇతరుల స్థలాలను దర్జాగా కబ్జా చేసిన వ్యక్తులకు కొత్త అధికారులు వస్తే చాలు కాచుక కూర్చుని అక్రమంగా ఇతరుల ఆస్తులను తన పేరుమీదకు మార్చుకునే యత్నాలు అక్కడ ఓ గ్యాంగ్ చేపడుతుంది.. ఇలాంటి అక్రమార్కులు నందవరం మండలం నాగులదిన్నె గ్రామ పుణరావాస కాలనీ గుంటనక్కల్లా ఉన్నారు. అక్కడ ఓసారి కన్నెసి చూస్తే ఎంత అరాచకమో.. ఎన్ని అక్రమాలో అధికారులు చర్యలు తీసుకుంటే గుట్టలు గుట్టలుగా బయట పడతాయి.. 15 ఏళ్లుగా పుణరావాస గ్రామాభివృద్ధి ఎవరూ పట్టించుకోక పోవడంతోనే ఇలాంటి కబ్జాదారులకు ఆడిందే ఆట పాడిందేపాటగా నిలుస్తూ వచ్చింది.. ఇటీవల బదిలీలలో గ్రామ కార్యదర్శి కొత్తవారు రావడంతో కబ్జాచేసిన గుంటనక్కలు వారి పేరుమీద ఇంటి గుత్తలు కట్టించుకోవాలని వత్తిడి చేసి రసీదు పొందారు.. ఇంతటితో ఆగక ఇంటిగుత్త రసీదు పొంది విద్యుత్ అధికారులతో కరెంట్ కనెక్షన్ అందివ్వాలని చక్కర్లు కొడుతున్నారు.. ఈ స్థలం ఆక్రమించుకున్నది కాక నిజమైన లబ్ధిదారులపైనే న్యాయస్థానాల్లో తప్పుడు కేసులు వేసి ఇబ్బందులు పెడుతున్నారు. నిజమైన అబ్ధిదారులకు అదికార పార్టీ అండదండలు పుష్కలంగా ఉన్నాయి.. జిల్లా మంత్రి ఇందులో చొరువ చూపుతున్న విషయం ఇక్కడి అధికారులకు తెలియనట్టు ఉంది. అక్కడ కులాల వారిగా నాడు స్థలాలు కేటాయిస్తే ఆర్యవైశ్యులకు కేటాయించిన స్థలాల్లో కబ్జాకోరులు నేరుగా అక్రమ నిర్మాణాలు చేశారని ఏ అధికారి వచ్చి విచారించినా అసలు విషయం బయటపడుతుంది. ఇక పోతే నిజమైన లబ్ధిదారులకు రెవిన్యూ అధికారులు ఆ స్థలాలు వారిదే అన్ననివేదికలు కూడా అందిచారు. ఆ నివేదికలు న్యాయస్థానాల్లో సాక్షులుగా నిలువనున్నాయి.. ఇదంతా తెలిసి కబ్జాదారులు మాత్రం కొత్త అధికారులు వస్తే వారి పండగను చేసుకోవాలని చూడటం అలవాటుగా చేసుకున్నారు.. ఆ గ్రామంలో అధికారులు తస్మాత్ జాగ్రత్త పడకపోతే ఉద్యోగ భద్రత అసలుకే ఉండదని చెప్పవచ్చు.. కేసుల్లో ఇరుక్కుని న్యాస్థానాల చుట్టు చక్కర్లు కొట్టక తప్పదు..

## ప్రతిభ చాటిన విజ్ఞానపీఠం ఉన్నత పాఠశాల విద్యార్థులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నంద్యాలలో ఇటీవల జరిగిన ఉమ్మడి కర్నూలు జిల్లా త్రోబాల్ పోటీల్లో కర్నూలు విజ్ఞాన పీఠం ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన విద్యార్థినిలు బాలికల విభాగంలో తృతీయ స్థానంలో, విద్యార్థులు బాలుర విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహసేవా ప్రముఖ్, కరస్పాండెంట్ గురుమూర్తి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువులో భాగంగా ఆటలు ఉండాలన్నారు. ఆటల్లో నైపుణ్యాన్ని పొందినవాడే జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్తారన్నారు. విజ్ఞాన పీఠం వ్యాయామ ఉపాధ్యాయుడు రామిరెడ్డి మాట్లాడుతూ విజ్ఞాన పీఠం ఉన్నత పాఠశాల అంటే జిల్లాలో త్రోబాల్ పోటీలకు మరోపేరుగా నిలిచిందన్నారు. అనంతరం వ్యాయమ ఉపాధ్యాయుడు రామిరెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరెడ్డి, స్వర్ణలత, సోమయ్య, వంశీరాఘువ, హిమాయత్ పాల్గొన్నారు.



## మంచి ప్రతిభ గల క్రీడాకారులను తయారు చేయడమే క్రీడా భారతి లక్ష్యం..



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లాలో మంచి ప్రతిభ గల క్రీడాకారులను తయారు చేయడమే క్రీడా భారతి లక్ష్యమని శ్రీ రామ కృష్ణా విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి.రామ కృష్ణా రెడ్డి, శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి సబ్ జూనియర్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఈ నెల 13 వ తేదీ రామకృష్ణ పీజీ కాలేజీ లోని కాశిరెడ్డి నాయన ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని, షటిల్ క్రీడాకారులు ,షటిల్ కోచ్ మరియు స్కూల్స్ కరెస్పాండెంట్స్ అందరూ కూడా విద్యార్థులను ప్రోత్సహించి ఈ ఈవెంట్లో పాల్గొనేలా చేయాలని కోరారు . ఇందులో అండర్13, అండర్ 15 విభాగం సంభందించి బాల బాలికలకు వేరు వేరుగా కాంపిటీషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరైతే పార్టిసిపేట్ ఉన్నారో ఆ కేటగిరి కి చెందిన విద్యార్థులు ఆధార్ కార్డ్స్ తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి నాగార్జున 8985829434 సాయి 9700802189 ఫోన్ నంబర్లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో క్రీడా భారతి ట్రెజరర్ రమేష్ మరియు జాయింట్ సెకట్రెటరీ రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## పెట్టుబడి నిధి రైతుల ఖాతాల్లో జమ చేయాలి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని అర్హులైన రైతులందరికీ పెట్టుబడి సహాయం కింద తక్షణమే రూ.20వేలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి సుల్తాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రైతులకు మినీగోకులం షెడ్లు మంజూరు చేయాలన్నారు. ఎన్నికల ముందు టీడీపీ రైతులకు పెట్టుబడి నిధి కింద రూ.20వేలు అందజేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఈ హామీని వెంటనే అమలు చేయాలన్నారు. గత సంవత్సరం రబీ సీజన్‌లో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో రైతులను సమీకరించి ఆందోళనలకు సిద్ధమవుతామన్నారు.

# అయ్యో..! పాపం

## - విద్యుత్ ట్రాన్స్‌ఫార్మన్ తాకి కోడె ఎద్దు మృతి
## - లక్షరూపాయల వరకు రైతులకు నష్టం



**కోసిగి మేజర్ న్యూస్:** మూగమనసుతో కడుపునిండా మేతమేసి గెంతుతూ పొలంలో రంకెలువేస్తూ హుషారుగా ఉన్న కోడె ఎద్దు ఏమీ తెలియని అమాయకత్వంతో విద్యుత్ టాన్స్‌ఫార్మర్‌ను తాకి మృతిచెందింది. చిర్తనల్లు గ్రామానికి చెందిన జంగం పాలాక్షి అనే రైతుకు చెందిన రెండు జతల



విద్యుత్‌షాక్ గురై మృతిచెందిన ఎద్దు

ఎద్దులు పొలంలో మేతమేసుకుంటూ హుషారుగా ఉండడం జరిగింది. అయితే అదే సమయంలో వ్యసాయనికి కరెంటు సరఫరా కావడంతో పొలంలో ఎవరికివారే పనుల్లో నిమగ్నమై ఉండగా కోడె ఎద్దు విద్యుత్ ట్రాన్స‌ఫార్మర్ తీగలను తాకడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు రైతులు పాలాక్షి బోరున విలపించారు. దాదాపుగా రెండులక్షల విలువచేసే కోడె ఎద్దుల్లో 90వేలు విలువచేసే కోడెఎద్దు మృతిచెందడంపై రైతు బోరున విలపించారు. దీనితో రైతు దాదాపుగా లక్షరూపాయల వరకు నష్టపోయినట్లు బాధితుడు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

### టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో

# సభ్యత్వ నమోదు కార్యక్రమం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేకు శుక్రవారం కర్నూలులో టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో లాయర్స్ క్లబ్‌లో ఐటీడీపీ కర్నూలు నియోజకవర్గ సభ్యులతో కలిసి నిర్వ్హహించారు. న్యాయవాదులు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా తీసుకన్నారు. కేవలం రూ.100లకే రూ.5లక్షల ప్రమాద బీమా దీని వల్ల అందుతుందని కావునా ప్రతి ఒక్క న్యాయవాది వినియోగించుకోవాలని లీగల్ సెల్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్‌రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాశెట్టి శ్రీనివాసులు, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుగు జగదీష్, ఐటీడీపీ జిల్లా



సభ్యత్వ నమోదు చేయిస్తున్న దృశ్యం

అధ్యక్షుడు గట్టు తిలక్, లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసభట్, చంద్రశేఖర్, మాజీ బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ మోహన్‌బాబు, మురళీమోహన్, ఐటీడీపీ కర్నూలు నియోజకవర్గ అధ్యక్షుడు అఖిల్, లీగల్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్‌సింగ్, లీగల్‌సెల్ రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ ఉర్దూబాష

# దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

**బనగానపల్లె మేజర్,న్యూస్ః** బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉర్దూ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉర్దూబాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లలిత మాట్లాడుతూ ఉర్దూ బాష తీయనైన బాష అని ఎంతో మంది ఉర్దూ కవులు, పండితులు ఉర్దూ బాషను ముందుకు తీసుకుపోతున్నారని తెలిపారు. ఉర్దూశాఖాధిపతి శ్రీమతి కౌసల్యాదేవి మాట్లాడుతూ అల్లామా మహమ్మద్ ఎగ్బాల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉర్దూ బాష దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

# శ్రీ చౌడేశ్వరీదేవి పల్లకీ సేవ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు కార్తీకమాసం శుక్రవారం సందర్భంగా అమ్మవారికి వైభవంగా పల్లకిసేవ నిర్వహించారు. ప్రతి శుక్రవారంనాడు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తిశ్రద్ధలతో అలంకరించి పల్లకిలో కూర్చొబెట్టి ఆలయంలో పల్లకిసేవను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ కామేశ్వరమ్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



అమ్మవారి పల్లకి సేవ దృశ్యం

### వేలంపాటల ద్వారా బుగ్గ రామేశ్వరునికి

# రూ.1818500 ఆదాయం



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాల్వబుగ్గలో వెలసిన శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానంలో ఏడాది పాటు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు నిర్వహించిన వేలం పాటల ద్వారా 18 లక్షల 18500 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో మద్దిలేటి తెలిపారు. శుక్రవారం బుగ్గ రామేశ్వర స్వామి ఆలయములో కర్నూల్ రీజనల్ ఇన్స్పెక్టర్ రమేష్, ఆలయ ఈవో మద్దిలేటి ఆధ్వర్యంలోబహిరంగ వేలం నిర్వహించారు.టెంకాయలు విక్రయించుకునేందుకు బి రాము 3లక్షల56 వేల రూపాయలు, పార్కింగ్ వసూలు చేసుకునేందుకు రవికుమార్ 3, 63000 రూపాయలు, తాత్కాలిక కళ్యాణ మండపం కొరకు గోకారి 102000, టిటిడి సుంకి రెడ్డి కళ్యాణ మండపాల్లో సప్లయర్ సామాను పెట్టుకొనుహక్కు, హరి 6,53,000, దేవస్థానం సత్రాల యందు సప్లై సామాన్లు పెట్టుకునే హక్కు రోహిత్ కుమార్ 210000, ఒకటవ అంగడి సి భాస్కర్ 22000, రెండవ అంగడి బి మహేష్ 17,000, మామిడితోట4.33/క2 సర్వే నంబర్ లోనే 4.36 పి వెంకటసుబ్బయ్య 23000, ఐస్ క్రీమ్ అమ్ముకొని హక్కుపి వెంకటసుబ్బయ్య 67,500, చెప్పుల స్టాండ్ సుబ్బా హుస్సేన్,5000 లకు వేలంపాటలో దక్కించుకున్నట్లు తెలిపారు. కాగా మూడవ అంగడి,టెంకాయ చిప్పలు పోగు చేసుకునే హక్కులకు ఎవరు రానందువలన రద్దు చేయడమైనది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్,ఓర్వకల్లు గ్రూపు ఆలయాల ఈఓ చంద్రశేఖర్ రెడ్డి, ఈవో గుర్ రెడ్డి, ఎండోమెంట్ అధికారులు దేవస్థాన సిబ్బంది పాటదారులు తదితరులు పాల్గొన్నారు. ఓర్వకల్లు ఎస్ఐ వారి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.




# పోలీసుల అదుపులో దొంగలు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** కోవెలకుంట్ల మండలంలోని కంపమల్ల గ్రామంలో పలు చోరీలు, దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో పలు చోరీలకు పాల్పడిన దొంగలను కోవెలకుంట్ల పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. కంపమల్ల గ్రామానికి చెందిన ఈ దొంగలు ఇళ్లల్లో ఎవరు లేని సమయంలో బంగారు, డబ్బులు చోరీ చేస్తున్నారని కంపమల్ల గ్రామానికి చెందిన కొందరు అనుమానితులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానిత దొంగలను పోలీసులు తమదైన శైలిలో విచారణ చేస్తున్నారు. దొంగలు ఎంత మేరకు చోరీ చేశారనే విషయంపై ఆరాతీస్తున్నారు. దీనిపై పోలీసుల నుంచి అధికారిక సమాచారం రావాల్సి ఉంది.

# విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీ విధానం ద్వారా నాణ్యమైన మద్యంను అందించాలనే లక్ష్యంతో ప్రైవేట్ వ్యక్తుల నుంచి టెండర్లను ఆహ్వానించి మద్యం షాపులను ఏర్పాటు చేసింది. అయితే గ్రామాల్లోని కొంత మంది బెల్ట్ షాపుల నిర్వాహకులు మద్యం షాపుల్లో మద్యం కొనుగోలు చేసి రూ.30 నుంచి రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మద్యం షాపుల నుంచి యదేచ్ఛగా బెల్ట్ షాపులకు తరలిపోతున్నా సంబంధిత అధికారులు చూసిచూడటన్లు వ్యవహరిస్తుండటంతో బెల్ట్ షాపుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. ప్రతి గ్రామంలో 1 నుంచి 2 వరకు బెల్ట్ షాపులు గ్రామాల్లో యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. అన్ని రకాల మద్యం బ్రాండ్లు దొరుకుతుండటంతో ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల నిర్వాహకులు కోటరుపై అదనంగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# మాజీ సర్పంచ్ బోయకొండమ్మ అనారోగ్యంతో మృతి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నుససారాళ్ళ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బోయ కొండమ్మ(74)అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. మృతిచెందిన బోయ కొండమ్మ గతంలో సర్పంచ్‌గా ఉన్న సమయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆమె మృతదేహంపై పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, టీడీపీ నాయకులు బత్తిన బ్రహ్మయ్య, సర్పంచ్ సలహాదారుడు గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రంగారెడ్డి, టీడీపీ నాయకులు రామాంజనేయులు, దేవదాసుగౌడ్, ఫీల్డ్‌అసిస్టెంట్ మహేష్‌గౌడ్ పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.



మృతిచెందిన మాజీ సర్పంచ్ కొండమ్మ

# వైసీపీ నాయకుడు చిన్న రంగారెడ్డి మృతి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బొల్లవానిపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు చిన్నరంగారెడ్డి(69) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. చిన్న రంగారెడ్డి మృతదేహంపై మాజీ జడ్పీటీసీ జగన్నాథ్‌రెడ్డి, వైసీపీ సీనియర్‌నాయకుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ సలహాదారుడు బోడిబండ హనుమంతు పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.



సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఎన్‌ఎండి ఫిరోజ్

# ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని 14వ వార్డు సుద్దుల పేటలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండి ఫిరోజ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ కార్యకర్తల బాగుకోసమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని జీవిత బీమాతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పార్టీ సభ్యత్వం కే వలం రూ.100లేనని ఈ సభ్యత్వంపై రూ.5లక్షల వరక బీమా సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తు ఎవరైనా మృతి చెందితే ఆ కుటుంబానికి రూ.5లక్షల ఇన్సూరెన్స్‌తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10వేలు ఇవ్వనున్నట్లు ఫిరోజ్ తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలిపారు. సభ్యత్వాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. వైసీపీ ఐదేళ్లల్లో చేయని అభివృద్ధిని ఐదు నెలల్లోనే చేసి చూపామని ఒక పక్క సంక్షేమంతో పాటు అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం దూసుకుని వెళ్తుందని ఎన్‌ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఖలీల్, జండక్క, సుధాకర్, సాయిరాం, గఫార్, ఇసుక చాంద్ తదితరులు పాల్గొన్నారు.

### టైమ్ ఛేంజ్ అలర్ట్
## జీ తెలుగు సింగింగ్‌షో సరిగమప సీజన్ 16నుంచి
### ప్రతి ఆదివారం రాత్రి 8.30గంటలకు తప్పక చూడండి



లోగో

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు సింగింగ్‌షో సరిగమప సీజన్-16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ ప్రత్యేక ఎపిసోడ్స్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రారంభం నుంచి తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న మ్యూజికల్ రియాలిటీ షో సరిగమప సీజన్-16 నవంబర్ 10నుంచి ప్రతి ఆదివారం రాత్రి 8.30గంటల నుంచి 10గంటల వరకు ప్రసారం కానుంది. ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ సీజన్‌కు సంగీత దిగ్గజాలు కోటి, ఎస్పీ శైలజ, కాసర్ల శ్యామ్‌తో ఈ సీజన్ ఉత్తేజకరమైన ప్రదర్శనలు, మనసును హత్తుకునే పాటలతో సంగీత ప్రియులకు మరింత వినోదం పంచబోతోంది. సంగీత ప్రియులకు జీ తెలుగు కానుక.. సరిగమప సీజన్-16 ఈ ఆదివారం నుంచి ప్రతి ఆదివారం రాత్రి 8.30గంటలకు మిస్ కాకండి.

## మాతృ మరణాలపై సమీక్ష


సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** నగరంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఎల్.భాస్కర్ ఆధ్వర్యంలో మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సెప్టెంబర్ నెలలో సంభవించిన మాతృ మరణంపై సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలోని సిబ్బంది, ఆశా, ఆరోగ్యకార్యకర్త, వైద్యాధికారులు గర్భవతుల్లో తొందరగా ప్రమాదకర చిహ్నాలను గుర్తించి వారికి సరైన సమయంలో వైద్యసేవలు అందిస్తే తల్లుల మరణాల శాతం తగ్గించవచ్చన్నారు. గర్భవతుల కుటుంబ సభ్యుల్లో కూడా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సావిత్రి, అమర్నాథ్, వెంకటనారాయణ, సుగుణశ్రీ, సుధీర్‌కుమార్, శ్రీధర్, శైలేష్‌కుమార్, మదన్‌శేఖర్, ఇందిరా, హేమసుందరం, డిప్యూటీ డెమో చంద్రశేఖర్‌రెడ్డి, మీనాక్షి, శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

## వాలంటరీ టీచర్లకు శిక్షణ


శిక్షణ ఇస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఉల్లాస్ అందరికీ అక్షరాస్యత శిక్షణలో భాగంగా కల్లూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన వాలంటరీ టీచర్లకు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణకార్యక్రమం నిర్వహించారు. గ్రామ స్థాయిలో ఎంపిక కాబడిన ఈవీటీలు గ్రామాల్లోని నిరక్షరాస్యత మహిళలకు చదవడం, రాయడం, ఆర్థిక అక్షరాస్యత పై శిక్షణ ఇస్తారు. రాబోయే ఆరునెలల్లో గ్రామీణ స్థాయిలో ఉండే మహిళలకు సంపూర్ణ అక్షరాస్యతను అందించే ఉద్దేశ్యంతో వయోజన విద్య, సెర్ప్ శాఖలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ కార్యక్రమంలో ఉల్లాస్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు, ఎంపీడీవో, ఈవోఆర్డీ పాల్గొన్నారు.

## సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు అందించాలి
### - జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా


సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందజేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం సి.క్యాంపులోని 61, 62 సచివాలయాలను కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ ముందుగా సచివాలయంలోని సిబ్బంది హాజరు పట్టిక, ఇతర రికార్డులను పరిశీలించారు. సచివాలయానికి రోజుకు ఎంతమంది వస్తున్నారు, ఏ విధమైన సర్వీసులు ఇస్తున్నారు అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు గడువులోపు సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, మెప్మా పీడీ నాగశివలీల పాల్గొన్నారు.

## గ్రామాలు అభివృద్ధి చెందేలా పనిచేయండి : ఎంపీపీ


మాట్లాడుతున్న ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి

**బండి ఆత్మకూరురూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాలలో అభివృద్ధి జరిగేలా అధికారులు దృష్టి సారించాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీవో దస్తగిరి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించి అధికారులు ఉద్యోగ ధర్మాలను పాటించాలని కోరారు. విధుల పట్ల అంకితభావం,సమయపాలన, ఇతర అధికారులు,ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే బండి ఆత్మకూరు మండలాన్ని ప్రగతి పథంలో నడిపించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏ ఈ వెంకట రాముడు మాట్లాడుతూ బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగాఉపాధి హామీ నిధులు సుమారు నాలుగు కోట్ల తో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే ప్రజలకు రాయితీపై సోలార్ విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని విద్యుత్ శాఖ ఏఈ కంబగిరి తెలిపారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకునే విధంగా ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. గతంలో నిర్మాణంలో ఉండి ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలను వచ్చే మార్చి నాటికి పూర్తి చేసుకోవాలని హౌసింగ్ ఏఈ వాసుదేవుడు తెలిపారు. గతంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలకు బిల్లులు మంజూరు అవుతున్నాయని జియో టాకింగ్ కోసం వచ్చే హౌసింగ్ సిబ్బంది స్థానిక నాయకులు చెబితేనే జియో ట్యాగ్ చేస్తున్నారని పార్నపల్లి గ్ సర్పంచ్ షబ్బీర్ అహ్మద్ సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇలా చాలామంది అర్హులైన గృహ నిర్మాణ లబ్ధిదారులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు రాగల రమణ, ముంతల మధురాని, తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్, ఆర్డబ్ల్యూస్ ఎఈ లక్ష్మీ నరసింహ, వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ భావన,వ్యవసాయ అధికారి స్వాతి, ఏపీవో వసుధ, పంచాయతీ సెక్రటరీలు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన చెక్కు పంపిణీ


చెక్కును అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లె, మేజర్‌న్యూస్:** బనగానపల్లె మండల పరిధిలోని ఇల్లూరు కొత్తపేట గ్రామానికి చెందిన ఆవుల లక్ష్మీదేవికి ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ద్వార 2లక్షల రూపాయల చొప్పున కొత్తపేట కెనరా బ్యాంకు మేనేజర్ సురేష్ కుమార్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఆవుల రామసుబ్బయ్య ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజనకు 436 రూపాయల ప్రీమియం చెల్లించారని వారు మృతి చెందడంతో వారి భార్య ఆవుల లక్ష్మీదేవికి 2లక్షల ఇన్సూరెన్స్ మొత్తాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.పి.సి.ఎఫ్.ఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆంజనేయులు, ప్రాజెక్టు మేనేజర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు అభివృద్ధి చెందితేనే...
## దేశాభివృద్ధి : ఎమ్మెల్యే

- మహిళలను మహారాణులుగా చూడాలన్నదే కూటమి ధ్యేయం
- స్వయం సహాయ సంఘాలకు శ్రీకారం చుట్టింది చంద్రబాబే
- సూపర్ సిక్స్‌తో మహిళల సంక్షేమాభివృద్ధికి పెద్దపీట
- స్వయం సహాయక సంఘాలతో ముఖాముఖి నిర్వహించిన ఎమ్మెల్యే


స్వయం సహాయక సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఓ కుటుంబం అభివృద్ధి చెంది సమాజంలో ఉన్నతంగా ఉండాలంటే మహిళలదే కీలక పాత్ర అని, మహిళలు ఆర్థికంగా ఎదిగి అభివృద్ధి చెందితేనే రాష్ట్ర, దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని మహిళా సంక్షేమాభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయ సంఘాల మహిళలతో ఎమ్మెల్యేతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వయం సహాయక సంఘాలు మహిళల అభివృద్ధికి ఎంత వరక తోడ్పడుతున్నాయి, ఎలాంటి సహాయం అందుతుంది , స్వయం ఉపాధిగా ఏమేమి ఎంచుకున్నారు అనే అంశాలను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మహిళలను అడిగి తెలుసుకున్నారు. మహిళల తయారు చేసిన అల్లికలు తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, మహిళా మణులను మహారాణులుగా చేడాలన్న సంకల్పంతోనే సూపర్‌సిక్స్ పథకాలను శ్రీకారం చుట్టి ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తుందని అన్నారు. కుటుంబ అభివృద్ధిలో మహిళదే కీలక పాత్ర అని, మహిళ అభివృద్ధి చెందిననాడు ఆ గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, అందుకే మహిళా సంక్షేమాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అన్ని రంగాల్లో మహిళలను భాగస్వామ్యం చేస్తు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం సహాయక సంఘాలకు శ్రీకారం చుట్టిందే చంద్రబాబు నాయుడు అని అన్నారు. అదే నేడు మొక్కై, మానై మహావృక్షంగా మారి మహిళలకు ఆర్థిక బలోపేతాన్ని ఇస్తుందని అన్నారు.


స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన అల్లికలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

వైసిపి పాలకులు మహిళ ఆర్థిక స్థితిగతులను దిగజార్చి , రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. అయినప్పటికి కూటమిప్రభుత్వం మహిళ సంక్షేమాభివృద్ధిలో రాజీలేనిపాలన సాగిస్తు ఇచ్చిన పథకాలను అమలు చేసి మహిళలకు అండగా నిలిచిందని అన్నారు. మహిళలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తు వారి ఎదుగుదలకు ఉపయోగపడే ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తామని అన్నారు. ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా స్వయం సహాయక సంఘాల మహిళలకు దిశా నిర్దేశకాలను, సూచనలు ఇచ్చి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, టిడిపి నాయకులు వంగాల శివరామిరెడ్డి, కలిముల్లా, అబ్దుల్లాపురం బాషా, షాబుద్దీన్, టిడిపి నాయకులు, కార్యర్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టిడిపిలోకి చేరిన ఎంపీటీసీ



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు గ్రామానికి చెందిన ఎంపీటీసీ 2 కుసుమలత వైసీపీని వీడి టీడీపి పార్టీలోశుక్రవారం చేరారు. ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి స్వగృహంలో ఎంపీటీసీ తోపాటు దాదాపు 40 కుటుంబాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా టిడిపి కండువా కప్పుకున్నారు, వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపిలో చేరిన వారు వార్డ్ మెంబర్ రామకృష్ణ మాజీ వార్డ్ మెంబర్ రాముడు కిట్టు మార్కండేయులు షేక్షావలి పాపన్న చాకలి ఎల్లప్ప కురువ రామాంజనేయులు కురువ నాగరాజు శేషన్న తదితరులు చేరారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి విజయుడు సర్కార్ శంషుద్దీన్ శ్రీపతి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ



**ఓర్వకల్లు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పూడిచెర్ల గ్రామంలోని ఉర్దూ, మండల పరిషత్ ఉన్నత పాఠశాల,కేతవరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ ఓంకార్ యాదవ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు పట్టీలను సీసిఈ మార్కుల ఎంట్రీ,ఇతర రికార్డులను విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయనతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**బండిఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బండి ఆత్మకూరు తహసిల్దార్ ఆల్ఫ్రెడ్, ఎంపీడీవో దస్తగిరికి 104 ఉద్యోగులు శంకర్ రెడ్డి,ఇర్ఫాన్ బాషా వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 16 సంవత్సరాల నుండి 104 లో విలువ నిర్వహిస్తున్నామని, 104 సర్వీస్ లను ఆరోగ్య కేంద్రాలు ద్వారా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీని ద్వారా ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు సర్వీసు చెయ్యొచ్చని సూచించారు. తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ జీవో నెంబర్ ఏడు ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న వేతనాలను త్వరగా చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.



తహశీల్దారు కి వినతీ పత్రం అందజేస్తున్న 104 ఉద్యోగులు

### నిరక్షరాసులను అక్షరాసులుగా తయారు చేయడమే

## ప్రభుత్వ లక్ష్యం



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మహిళా సంఘాల లోని నిరక్షరాసులను అక్షరాసులుగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నంద్యాల జిల్లా వయోజన విద్య నోడల్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కేంద్రంలో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ టీచర్స్ కు ట్రైనింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వయోజన విద్యను మోడల్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి,ఎపిఎం వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరక్షరాసలైన మహిళలను అక్షరాసులుగా తయారుచేసి ప్రతి ఒక్కరికి నిరంతరం విద్యార్థి సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు వివోఏలు వాలంటీర్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

## దౌల్తాపురంలో గోకుల్‌షెడ్‌ను ప్రారంభించిన ఎంపిడిఓ

**చిప్పగిరి,మేజర్ న్యూస్:** చిప్పగిరి మండలంలోని దౌల్తాపురం గ్రామంలో టీడీపీ నాయకులు రామాంజనేయులు నూతనంగా నిర్మించిన గోకుల్ షెడ్ ను ఎంపిడిఓ అల్లా భకాష్ చేతుల మీదుగా ప్రారంభించారు.శుక్రవారం 2.3 లక్షలతో నిర్మించిన గోకుల షెడ్ ను రైతులు, ఉపాధి హామీ పథకం అధికారులు, ఏపీఓ ,టిడిపి నాయకులు కలిసి షెడ్ ము ప్రారంభించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పూర్తి సబ్సిడీతో గోకుల షెడ్ ను నిర్మిస్తే ప్రభుత్వం పూర్తిగా సబ్సిడీని లబ్ది దారులకు అందిస్తుందని అన్నారు.కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గోకుల షెడ్ తో ఎంపిడిఓ

# కర్నూలు అభివృద్ధే మంత్రి టీజీ భరత్ లక్ష్యం

### – టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో టీజీ కుటుంబం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి అనునిత్యం ప్రజల కోసం పాటుపడుతుందని, కర్నూలు నగర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. టీజీ కుటుంబం ప్రజలకు సేవలు అందించడం వల్లే ఇటీవల జరిగని ఎన్నికల్లో టీజీ భరత్ అఖండ మెజార్టీతో గెలిచారన్నారు. టీజీ కుటుంబ నిస్వార్ధ సేవలను గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు టీజీ భరత్‌కు రాష్ట్ర పరిశ్రమల శాఖ బాధ్యతలు అప్పగించారన్నారు. అయితే జిల్లాలో టీజీ భరత్‌కు వస్తున్న ఆదరణను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేక పోతున్నారన్నారు. అందుకే ఆయనపై లేనిపోని ఆరోపణలు, అసత్యప్రచారాలు చేస్తున్నారన్నారు. ముస్తాఫాపై జరిగిన దాడికి మంత్రి టీజీ భరత్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు. ముస్తాఫా గతంలో చేసిన ఎన్నో అరాచకాలకు పాల్పడటం వల్లే ఆయనపై మహిళలు దాడి చేశారన్నారు. మంత్రి టీజీ భరత్‌కు తప్పుడు ఆరోపణలు చేయడం, దాడులు చేయించడం తెలియదన్నారు. వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామన్నారు.

### టీడీపీ సభ్యత్వం

## వేగవంతం చేయండి

**హాలహర్వి, మేజర్‌న్యూస్:** హాలహర్వి మండలంలో టిడిపి సభ్యత్వం వేగవంతం చేయాలని ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ టీడీపీ నాయకులకు సూచించారు. శుక్రవారం గూళ్యం టీడీపీ నాయకులు వివాహ వేడుకల్లో పాల్గొన్న వీరభద్ర గౌడ్ ను గ్రామ టిడిపి నాయకులు లింగ మల్లప్ప, పూజారి మల్లప్ప,కడమనే వీరేష్,దిబ్బలింగలు కలిసి శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు. అంతకుముందు శ్రీ గాదిలింగేశ్వర స్వామిని దర్శించుకొని పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వంలో ప్రతి ఒక్క నాయకుడు కృషి చేయాలని వారు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



వీరభద్ర గౌడ్ ను సన్మానిస్తున్న గూళ్యం టిడిపి నాయకులు

## కర్నూలు రేంజ్‌లో 20 మంది సీఐలు బదిలీ

### – త్రీటౌన్ సీఐగా పెనుగొండ శేషయ్య

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** పరిపాలనలో భాగంగా కర్నూలు, కడప జిల్లాల్లో 20మంది సీఐలను కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ బదిలీ చేశారు. కర్నూలు త్రీటౌన్ సీఐగా పనిచేస్తున్న మురళీధర్‌రెడ్డిని సీసీఎస్‌కు బదిలీ చేయగా ఆయన స్థానంలో సీసీఎస్‌లో పనిచేస్తున్న పెనుగొండ శేషయ్యను త్రీటౌన్‌గా నియమించారు. సోషల్ మీడియా క్రైమ్ సెల్‌లో పనిచేస్తున్న వి.శ్రీనివాసులును ఎమ్మిగనూరు యూపీఎస్, కర్నూలు వీఆర్‌లో ఉన్న వేణుగోపాల్‌ను కర్నూలు సోషల్ మీడియా సైబర్ క్రైమ్, సీసీఎస్–2లో పనిచేస్తున్న కె.ప్రవీణ్‌కుమార్‌ను బనగానెపల్లెకు, బనగానెపల్లెలో పనిచేస్తున్న క్రిష్ణయ్యను నంద్యాల సీసీఎస్–3కు, ఆదోని పీసీఆర్‌లో పనిచేస్తున్న నాగశేఖర్‌ను కర్నూలు వన్‌టౌన్ అడిషనల్ సీఐగా, వీఆర్‌లో ఉన్న సోనక్కను ఆదోనికి, ఆలూరు సర్కిల్‌లో పనిచేస్తున్న శ్రీనివాసనాయక్‌ను కర్నూలు వీఆర్‌కు బదిలీ చేశారు. మిగతా వారిని అన్నమయ్య, కడప జిల్లాల్లో పనిచేశారు.



### మందుబాబుల తిండి...

## కుక్కలకు పండగ

★ పోలీస్ చర్యలతో.. పరుగో పరుగు

★ పెద్దబావి దగ్గర అల్లరిమూకల

### ఆగడాలు అరికట్టాలి : కోనేరు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఇటీవల ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు మద్యం దుకాణాలు అప్పగించిన మాట వాస్తవమే.. అక్కడే మద్యం కొన్న మద్యం ప్రియులు బిర్యాని పొట్లాలతో కూర్చోని మద్యం సేవిస్తున్నారు. ఇది గమనించిన ఎమ్మిగనూరు పట్టణ పోలీసులు మందుబాబులపై తీసుకుంటున్న చర్యలకు పరుగో పరుగు అంటున్నారు.. అక్కడే కాచుకున్న కుక్కలకు బిర్యాని పండగ రోజు లభిస్తుందిఅంటూ మాజీ తెదేపా కౌన్సిలర్ కోనేరు నాగేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ ఎమ్మిగనూరు పట్టణ సిఐ సురేంద్రరెడ్డి చేపట్టిన చర్యలకు పట్టణంలో శాంతి భద్రతలు నెలకున్నాయన్నారు. అసాంఘిక వక్తుల ఆట కట్టిస్తున్న తరుణంలో పట్టణం ప్రశాంతంగా ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యను కూడా తలెత్తకుండా కట్టుదిట్టం అయిన చర్యలు తీసుకున్నారన్నారు.. ఇక పెద్దబావి దగ్గర ఇంకా కొందరు అల్లరి మూకల చేష్టాలు వీడనాడటం లేదని గస్తీ తిరుగుతున్న పోలీసులతో వారిపై కఠిన చర్యలుసు తీకోవాలని కోరారు. ఎమ్మిగనూరు పోలీసుల పేరు చెబితే గత నాలుగు నెలులుగా గంజాయి, మట్కా, రౌడిమూకలు ,అక్రమ వ్యవహారాలు చేసే దుష్టశక్తులకు నిద్ర సట్టడం లేదన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారు అధికంగా ఉండేవారని అలాంటి వారు కంటికి కనిపించకుండా చేశారని ఇందుకు కృత జ్ఞతలు తెలిపారు. ఏదేమైనా పోలీస్ చర్యలతో కుక్కలకు కడుపు నిండి ఆనంద పడుతున్నాయన్నారు.

## నేడు, రేపు ఓటరు ప్రత్యేక నమోదు శిబిరాలు : తహాశీల్దారు

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** కొత్త ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణల కోసం నేడు, రేపు ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు బండి ఆత్మకూరు తహసీల్దారు ధోని ఆల్ఫ్రెడ్ తెలిపారు.శుక్రవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు,బూత్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ మండలంలోని 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ,ఓటరు గుర్తింపు కార్డు లో తప్పులు ఉంటే సవరించుకోవాలని సూచించారు. కొత్తగా ఓటు నమోదు కోసం ఫారం–6, ఓటరు కార్డు నందు అభ్యంతరాలు ఉంటే ఫారం–7, ఓటరు కార్డు నందు సవరణలు ఉంటే ఫారం –8 ద్వారా పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు.ఈ రెండు రోజులు ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బిఎల్‌ఒలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో,జూనియర్ అసిస్టెంట్ శ్యామ్,ఆపరేటర్ ఫకృద్దీన్ ,సూపర్వైజర్లు, విఆర్‌ఓలు, బిఎల్‌ఓ లు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దారు ధోని ఆల్ఫ్రెడ్

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

### పేదరికం (పావర్టీ)

(గత సంచిక తరువాయి.....)

**7. భారతదేశంలో పేదరికం అంచనా దేని ద్వారా నిర్వ హించబడుతున్నది?**

ఎ. సిఎస్ఓ బి. ఎన్ఎస్ఎస్ఓ
సి. ప్లానింగ్ కమిషన్
డి. నీతి ఆయోగ్ టాస్క్‌ఫోర్స్ జవాబు : డి

**8. 2011 జనాభా లెక్కల ప్రకారము భారతదేశంలో దారిద్ర్యరేఖకు దిగువున ఎంతశాతం ఉన్నారు?**

ఎ. 22% బి. 32%
సి. 42% డి. 43.5%
జవాబు : ఎ

**9. దారిద్ర్యరేఖ అంశాన్ని సమీక్షించేందుకు ఏ కమిటీని ఏర్పాటు చేసారు?**

ఎ. దత్ కమిటి బి. వాంఛూ కమిటి
సి. రంగరాజన్ కమిటి
డి. సురేష్ టెండుల్కర్ కమిటి జవాబు : డి

- వివరణ : పేదరిక రేఖ భావనను సమీక్షించేందుకు సురేష్ టెండూల్కర్ కమిటీని ఏర్పాటు చేసారు. ఈ కమిటీ తన నివేదికను 2009లో ప్రకటించింది. ఈ కమిటీ ప్రకారం పేదరికశాతం 37.2గా ఉంది. గ్రామీణ పేదరికం 41.8%గా, పట్టణ పేదరికం 25.7%గా అంచనా వేసింది.
- వెనుకబడిన ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధిని సమీక్షించడానికి వాంఛూ కమిటీని ఏర్పాటు చేసారు. ఈ ప్రాంతాల్లో పరిశ్రమలకు ఆర్థిక ప్రోత్సాహకాలను అందించాలని సిఫార్సు చేసింది.
- భారతదేశంలో లైసెన్సింగ్ వ్యవస్థ పనితీరుపై విచారణ నిమిత్తం దత్‌కమిటీని ఏర్పాటు చేసారు.
- సురేష్ టెండుల్కర్ కమిటీ నివేదికపై వచ్చిన విమర్శల కారణంగా భారత ప్రభుత్వం 2011-12 లో రంగరాజన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తన నివేదికను 2014లో సమర్పించింది.

**10. ప్రధానమంత్రి ముద్రా యోజన (పిఎమ్ఎమ్వై) అనేది 'నిధులు లేని వారికి నిధులు' అందించే పథకము. ముద్ర యొక్క పూర్తి రూపం ఏమిటి?**

ఎ. మీడియం యూనిట్స్ డెవలప్‌మెంట్ మరియు రీస్ట్రక్చరింగ్ ఏజెన్సీ లిమిటెడ్
బి. మైక్రోయూనిట్స్ డెవలప్‌మెంట్ & రీస్ట్రక్చరింగ్ ఏజెన్సీ లిమిటెడ్
సి. మీడియం యూనిట్స్ డెవలప్‌మెంట్ & రీఫైనాన్స్ ఏజెన్సీ లిమిటెడ్
డి. మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ & రీఫైనాన్స్ ఏజెన్సీ లిమిటెడ్ జవాబు : డి

- 2015 ఏప్రిల్ 8న ప్రధాని మోదీ ఈ పథకాన్ని ప్రారంభించారు.
- నిధులు లేనివారికి నిధులు సమకూర్చడం ఈ పథకం ఉద్దేశ్యం.
- తక్కువ నిధులతో కూడిన సంస్థలకు సరసమైన క్రెడిట్‌ను అందించడం ఈ పథకం లక్ష్యం. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, విదేశీ బ్యాంకులు, మైక్రోఫైనాన్స్ సంస్థలు, సహకార బ్యాంకులు మొదలైన వాటినుండి చిన్న రుణ గ్రహీత క్రెడిట్ పొందేలా ఈ పథకాన్ని రూపొందించారు.
- తయారీ, ప్రాసెసింగ్ మొదలైన ఏదైనా ఆదాయ-ఉత్పత్తి కార్యకలాపాలకు సంబంధించి వ్యాపార ప్రణాళికను కలిగి ఉన్న భారత పౌరులు ఎవరైనా ప్రధానమంత్రి ముద్రా యోజన ద్వారా లోన్‌లను పొందవచ్చు.
- వ్యవసాయేతర రంగానికి చెందిన వ్యాపార ప్రణాళికలకు మాత్రమే ఈపథకం వర్తిస్తుంది.
- ఈ పథకం కింద 10లక్షల వరకు లోన్‌లను పొందవచ్చు.

**11. భారతదేశంలో నిరుద్యోగం మరియు పేదరికం అంచనాలు ఈ క్రింది వానిలో వేటి ఆధారంగా ఉంటాయి.**

ఎ. ఎన్ఎస్ఎస్ఓ కుటుంబ ఆదాయ సర్వే
బి. సిఎస్ఓ గృహ వినియోగ వ్యయ సర్వే
సి. ఎన్ఎస్ఎస్ఓ గృహ వినియోగ వ్యయ సర్వే
డి. ప్రణాళికా సంఘం గృహ వినియోగ వ్యయ సర్వే
జవాబు : సి

- వివరణ : నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్-ఎస్ఓ) ఐదు సంవత్సరాల వ్యవధిలో కుటుంబాల గృహ వినియోగ వ్యయం సర్వే ఆధారంగా పేదరికం, నిరుద్యోగ అంచనాలను నిర్వహిస్తోంది.
- భారతదేశంలో పేదరికానికి గల కారణాలు.
  1) జనాభా విస్ఫోటనం (2) నిరుద్యోగం
  (3) తక్కువ స్థాయి వ్యవసాయ ఉత్పాదకత
  (4) తక్కువ ఆర్థికాభివృద్ధి రేటు మొదలైనవి.
- భారతదేశంలో పేదరిక రేఖ అంచనా వినియోగ వ్యయంపై ఆధారపడి ఉంటుంది.
- అలఘ్ కమిటీ (1979), టెండూల్కర్ కమిటీ (2009), లక్డావాలా కమిటీ (1993), రంగరాజన్ కమిటీ (2012) మొదలైనవి పేదరికం అంచనా మరియు నిర్మూలనకు సంబంధించిన ముఖ్యమైన కమిటీలు.



**12. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కనీసం ఒక ఆర్థిక సంవత్సరంలో కుటుంబ పెద్దల సభ్యులకు కనీస వేతనాలతో ఉపాధి కోసం చట్టపరమైన హామీని అందిస్తుంది. అవి ఎన్ని రోజులు?**

ఎ. 80 రోజులు బి. 90 రోజులు
సి. 100 రోజులు డి. 110 రోజులు.
జవాబు : సి.

- వివరణ : ఈ పథకం ద్వారా పబ్లిక్ వర్క్స్‌కు సంబంధించి, నైపుణ్యం లేని మాన్యువల్ పనులు చేయడానికి గ్రామీణ ప్రాంతాల్లోని సభ్యులకు ప్రతి ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల ఉపాధి కల్పించబడుతుంది.
- దీర్ఘకాలిక పేదరికానికి గల కారణాలను పరిష్కరించే క్రమంలో ఈ పథకాన్ని రూపొందించారు.
- లబ్ధిదారుల్లో మూడోవంతు మంది మహిళలు ఉండే విధంగా జాగ్రత్త పడుతుంది.
- ఈ విధాన రూపకల్పనలో అత్యంత ముఖ్యమైన భాగం, ఏ గ్రామీణ వ్యక్తి అయినా డిమాండ్ చేసిన 15 రోజుల లోపు పనిని పొందడానికి చట్టబద్ధంగా హామీ పొందడం, లేని పక్షంలో నిరుద్యోగ భృతి ఇవ్వడం ఉంటుంది.

**13. 2019, ఆర్థిక సర్వే ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువున ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఉన్న రాష్ట్రం ఈ క్రింది వానిలో ఏది?**

ఎ. మహారాష్ట్ర బి. మధ్యప్రదేశ్
సి. బీహార్ డి. ఉత్తరప్రదేశ్
జవాబు : డి

వివరణ : దారిద్ర్యరేఖకు దిగువున ఎక్కువ సంఖ్యలో ఉత్తరప్రదేశ్‌లో ఉన్నారు. 2011-12లో ప్రతి లక్షమందిలో 598.19 మంది దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నారు.

- బీహార్‌లో 358.15, మధ్యప్రదేశ్‌లో 234.04, మహారాష్ట్రలో 197.92, పశ్చిమబెంగాల్‌లో 184.98 మంది దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నారు.
- 2004-05 నుండి 2011-12 వరకు తలసరి ఆదాయం 6.7% పెరగగా పేదరికం 2.2%కి తగ్గింది.
- 2011-12లో పేదరికపు రేఖకు దిగువున ఉన్నవారు 21.9%గా ప్రణాళికా సంఘం అంచనా వేసింది. ఇదే కాలంలో నెలసరి తలసరి వినియోగ వ్యయం గ్రామాల్లో రూ. 816 మరియు పట్టణ ప్రాంతాల్లో రూ. 1000గా అంచనా వేయబడింది.
- జాతీయ బహుమితీయ పేదరిక సూచిక 2021 ప్రకారంగా, బీహార్, జార్ఖండ్ ఉత్తర ప్రదేశ్‌లు పేద రాష్ట్రాలుగా అవతరించాయి.
- అత్యధిక పోషకాహార లోపం ఉన్న పేదవారు, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ తర్వాత బీహార్‌లో ఉన్నారు.
- పాఠశాల విద్యను కోల్పోయిన జనాభాశాతం, పాఠశాల హాజరుశాతం, ఆరోగ్యాన్ని కోల్పోయిన జనాభా, వంట ఇంధనం, విద్యుత్ లేని జనాభా శాతం విషయానికొస్తే బీహార్ అధ్వాన్నంగా ఉంది.
- బహుమితీయ పేదరిక సూచిక 2021 ప్రకారం బీహార్‌లో 51.91% పేదలున్నారు. జార్ఖండ్‌లో 42.16%, ఉత్తరప్రదేశ్‌లో 37.79%, మధ్యప్రదేశ్‌లో 36.65% మేఘాలయలో 32.67% ఉన్నారు.
- అత్యల్ప పేదరికాన్ని నమోదు చేసిన రాష్ట్రాలు : కేరళ 0.71%, గోవా 3.76%, సిక్కిం 3.82%, తమిళ నాడు 4.89%, పంజాబ్ 5.59% పేదవారున్నారు.
- ఎక్కువ పేదవారున్న కేంద్ర పాలిత ప్రాంతాలు : దాద్రా మరియు నాగర్ హవేలి 27.36%, జమ్ము & కాశ్మీర్, లడఖ్-12.58%, చండీఘడ్ 5.97%గా ఉన్నారు. తక్కువ పేదవారున్న కేంద్రపాలిత ప్రాంతాలు : పుదుచ్చేరి 1.72%, లక్షద్వీప్ 1.82%, అండమాన్, నికోబార్ దీవులు 4.30%, ఢిల్లీ 4.79%గా ఉన్నారు.

**14. 2011-12 లెక్కల ప్రకారము భారతదేశంలోని ఒక వ్యక్తికి దారిద్ర్యరేఖ, గ్రామీణ ప్రాంతాలకు నెలకు ఎంత మొత్తాన్ని నిర్ణయించింది?**

ఎ. రూ. 786 బి. 687
సి. రూ. 816 డి. రూ.1000
జవాబు : సి

**15. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్‌కు సంబంధించి సరైన అంశాన్ని ఈ క్రింది వానిలో గుర్తించండి**

ఎ. ఈ సంస్థ మొదటిసారిగా 1965లో పునర్వ్యవ స్థీకరించబడినది.
బి. ఇది వ్యవసాయ పరిశోధన మరియు విద్యాశాఖ, వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ మంత్రిత్వశాఖ
సి. దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది.
డి. పైవన్నీ జవాబు : డి

- వివరణ : ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) ఇన్‌స్టిట్యూట్‌లు దేశవ్యాప్తంగా 101 ఉన్నాయి. మరియు 71 వ్యవసాయ విశ్వ విద్యాలయాలు ఉన్నాయి.
- ఐకార్ (ఐసిఎఆర్) మొదటిసారిగా 1965లో పునర్వ్యవస్థీకరించబడినది.
- ఇది ఒక స్వయంప్రతిపత్తి సంస్థ
- దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీ.

**16. ఆదాయం మరియు వినియోగ స్థాయిల ఆధారంగా పేదరికాన్ని ఈ క్రింది పద్ధతుల్లో ఏ పద్ధతి ద్వారా కొలుస్తారు?**

ఎ. పేదరికపరిమితి బి. పేదరిక రేఖ
సి. పేదరికం పట్టీ డి. తలసరి ఆదాయం
జవాబు : బి

- వివరణ : పేదరిక రేఖ అనేది ఆదాయం మరియు వినియోగస్థాయిల ఆధారంగా పేదరికాన్ని కొలిచే పద్ధతి.
- ఆర్థిక సహాయం, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు అవసరమయ్యే ప్రజానీకాన్ని గుర్తించడంలో ఈ పద్ధతి తోడ్పడుతుంది.
- దారిద్ర్యరేఖ దేశ, దేశానికి మారుతుంది. ప్రతి ప్రాంతంలో జీవన వ్యయం, ఆర్థిక పరిస్థితులను ప్రతిబింబిస్తుంది.
- భారతదేశంలో, జాతీయ నమూనా సర్వే కార్యాలయం (ఎన్ఎస్ఎస్ఓ) నిర్వహించిన వినియోగ వ్యయ సర్వేల ఆధారంగా నీతి ఆయోగ్ ద్వారా దారిద్ర్య రేఖను నిర్ణయిస్తారు. ఇంతకుముందు ప్రణాళికా సంఘం నిర్ణయించేది.
- అంతర్జాతీయంగా, ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ దారిద్ర్యరేఖను రోజుకు 1.90 డాలర్లుగా (2015 నాటికి) నిర్వచించింది. ప్రస్తుతం 2.15 డాలర్లకు తీసుకొని పేదరికాన్ని అంచనా వేస్తోంది.
- పేదరికం యొక్క ఖచ్చితమైన అంచనా, ఆర్థిక విధానాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడంలో సహాయపడుతుంది.

**17. భారతదేశంలో పేదరికానికి సంబంధించి సరైన అంశం ఈ క్రింది వానిలో ఏది?**

ఎ. 1990లో భారతదేశంలోని పేదల సంఖ్య 1940 లో ఉన్న భారతదేశంలోని మొత్తం జనాభాకు సమానం.
బి. పట్టణ పేదరికం కంటే గ్రామీణ పేదరికం గణనీయంగా తగ్గినది.
సి. 2022 సంవత్సరంలో భారతదేశంలో పేదరికంలో ఉన్న పురుషులు 38 మిలియన్లు. పేదరికంలో ఉన్న స్త్రీలు 45 మిలియన్లు.
డి. పైవన్నీ సరైనవి. జవాబు : డి

వివరణ :

- 1974-75 నుండి 2004-05 వరకు గ్రామీణ ప్రాంతాల్లోని పేదల సంఖ్య 261.3 మిలియన్ల నుండి 170.3 మిలియన్లకు తగ్గింది.
- పట్టణ ప్రాంతాల్లో పేదల సంఖ్య 60 మిలియన్ల నుండి 68.2 మిలియన్లకు పెరిగింది.
- పట్టణ పేదరికం మొత్తం పేదరికంలో 25%గా ఉంది.
- బహుమితీయ పేదరిక సూచిక ప్రకారం పేదరికం 2005-06లో 55.1% నుండి 2019-21 నాటికి 16.4%కి పడిపోయింది.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

## జనవరి లోపు సిసి రోడ్ల పనులను పూర్తి చేయండి



**గడివేముల మేజర్ న్యూస్:** గ్రామాలలో మంజూరైన సిసి రోడ్ల పనులను జనవరి లోపు పూర్తి చేయాలని జిల్లా చీఫ్ ఇంజనీర్ విజయ్ కుమారి అన్నారు. శుక్రవారం గడివేముల మండలంలోని పెసర వాయి గ్రామంలో సిసి రోడ్డు పనులను ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిసి రోడ్ల పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, సంబంధిత అధికారులు ఎప్పటి కప్పుడు పరివేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ భాస్కర్, గ్రామ టిడిపి నాయకురాలు వడ్డు లక్ష్మీదేవి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని హాస్పిటల్ సిబ్బంది

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోలకల్ గ్రామ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు పనిచ్చేయుచున్న వైద్య సిబ్బంది శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు హాస్పిటల్ కి తాళం వేసి వెళ్ళిపోయారు. కనీస సమయపాలన పాటించకపోవడం విడ్డూరం. గ్రామంలో నిత్యం ఏదో ఒక ఆరోగ్య సమస్యతో హాస్పిటల్ కు ప్రజలు వస్తూ ఉంటారు, సమయానికి వైద్య సిబ్బంది అందుబాటులో వుండారనే మాట మరొక్క సారి పోలకల్ హాస్పిటల్ నందు నిజమైంది. సదరు గ్రామానికి చెందిన మహిళలలు వైద్య సహాయం కోసం సుమారు సాయంత్రం నాలుగు గంటల సమయంలో హాస్పిటల్‌కి వెళ్ళగా అప్పటికే తాళాలు వేసి వుండడంతో చేసేదేమీ లేక వెనుదిరిగినట్టు సమాచారం. వైద్య సిబ్బంది కనీస సమయపాలన పట్టించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.



సాయంత్రం 4: 00గం లకు తాళం వేసిన పాలకల్ హాస్పిటల్

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని ముత్యాలపాడు గ్రామానికి సమీపంలో ఉన్న బర్డ్స్ ఉన్నత పాఠశాల,ఒకేషనల్ కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు బర్డ్సకరస్పాండెంట్ రెవ.పాల్ రాజరావు,హెచ్ఎం సింధూరలు తెలిపారు.శుక్రవారం పాఠశాలలో జరిగిన అభినంద సభలో వారు మాట్లాడుతూ నంద్యాల రామకృష్ణ పీజీ కళాశాల లో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ -14,అండర్ -17 బాక్సింగ్ పోటీలలో తమ విద్యా సంస్థ కు చెందిన 13 మంది విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. వీరు త్వరలో మచిలీప ట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.ఎంపికైన విద్యార్థులను,వ్యాయామ ఉపాధ్యాయులను కరస్పాండెంట్ పాల్ రాజరావు,హెచ్ఎం సింధూర,ఉపాధ్యాయులు బార్నబాస్,రవిశంకర్,ఎన్ఐఎస్‌లు మహేష్,వెంకటేష్ తదితరులు అభినందించారు.




ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం,ఉపాధ్యాయులు

## పెద్ద ఎత్తున మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి

(మొదటిపేజి తరువాయి..)

చేస్తున్న విక్రయాల వస్తువులను పరిశీలించారు. ఎంత మేరకు విక్రయాలు జరుగుతున్నాయని మహిళలను అడిగి తెలుసుకున్నారు. మార్ట్‌ను మరింత అభివృద్ధి చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. అనంతరం డ్వాక్రా బజార్‌లో విక్రయిస్తున్న డోర్ మ్యాట్స్, జీన్స్ ఫ్యాంట్స్, స్వయం సహాయ సంఘాల మహిళలు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. అక్కడే విక్రయిస్తున్న జీన్స్ ఫ్యాంట్స్ తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలు తయారు చేసే అన్ని ఉత్పత్తులతో డ్వాక్రా బజార్‌ను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులో ఒక ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్‌డీఏ పీడీ నాగశివలీల పాల్గొన్నారు.

## ఓటు హక్కు పై అవగాహన




**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** వజ్రాయుధమైన ఓటు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ సత్తార్,స్వీప్ నాన్ టెక్నికల్ అధికారి హుసేన్‌బాబు విద్యార్థులకి సూచించారు. సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో భాగంగా చాగలమర్రి పట్టణ లోని శ్రీ వాసవి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ షాబుద్దీన్ అధ్యక్షతన విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారు ఓటును నమోదు చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రఘురామ్, కళాశాల కార్యదర్శి పుల్లారెడ్డి,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మహేశ్వరయ్య,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## తానా సేవలు నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తరించాలి - ఎంపీ బైరెడ్డి శబరి

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** అమెరికా దేశంలోని ఉత్తర అమెరికా తెలుగు సంఘం సేవా కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.శుక్రవారంఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ల మండలం గుంప్రమానుదిన్నే మజారా రాజానగరం గ్రామంలో తానా సంఘం అధ్యక్షులు శృంగవరం నిరంజన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.తానా అధ్యక్షులునిరంజన్ సహకారంతో రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 100 మంది విద్యార్థినులకు ఉచితంగా సైకిల్లు, 50 మంది గ్రామ మహిళలకు ఉపాధి కోసం కుట్టు మిషన్లు పంపిణి చేయడం అభినందనీయం అన్నారు. ఈ తానా సేవలు ఇంకా విస్తరించి నంద్యాల జిల్లాలో పేదరిక నిర్మూలనకు పాటుపడాలని ఎంపీ శబరి కోరారు. శృంగవరపు నిరంజన్ తల్లి ఇంద్రావతి వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, శిరివెళ్ల మాజీ యం పి పి శ్రీకాంత్ రెడ్డి, మాజీ విఆర్వో మోహన్ రెడ్డి, నంద్యాల టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తున్న దృశ్యం

## ఉచిత ఇసుక రవాణాలో నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

- **సామాన్యప్రజలకు ఇసుక అందేలా చర్యలు**
- **ప్రజల పేరుతో వ్యాపారం చేస్తే చర్యలు**
- **ఇసుక వాహనాలక జీపీఎస్ ఏర్పాటు చేసుకోవాలి**


మాట్లాడుతున్న సీఐ గంగాధర్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఇసుక రవాణాలో తవ్వకాలలో ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని ఆ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని గోనెగండ్ల సీఐ గంగాధర్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన సమావేశంలో మాట్లాడుతూ ఉచిత ఇసుక సామాన్య ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల పేరు చెప్పి అక్రమంగ అమ్మకాలు జరుపుకుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. అలాగే నదిపరివాహక ప్రాంత గ్రామీణ ప్రజలకు పలు సూచనలు చేశారు. నదిలోని ఇసుకును జేసీబీతోతోడినా.అక్రమంగా ఎక్కడైన డంప్ చేసినా, అధిక ధరలకు అమ్మకాలుజరిపినా, ఇతర రాష్ట్రాలకు తరలించినా చర్యలు తీసుకుంటామన్నారు. పరిసరగ్రామాలలో నివాగులు, వంకలలోని ఇసుకను మనుషుల ద్వార తవ్వి స్వంత అవసరాలకు తసుకువెళ్లవచ్చేను. గ్రామ సచివాలయం దగ్గర లేదీఆ అన్లైన్ ద్వార రిజిస్ట్రేషన్ చేయించిన తర్వాతే మన్యావల్గా ఇసుకును తీసుకువెళ్లాలి. ఆన్లైన్లో ఇసుక రీచ్ వద్ద నుంచి ఇసుకను తీసుకువెళ్లవచ్చును. తొలిన ఇసుక అవసరం ఉన్న వ్యక్తి ఇంటి దగ్గర మాత్రమే ఉండాలి. తరచూ ఇసుకను తరలించే బాడుగ వాహనాల యజమానులు తమ వాహనాలకు జీపీఎస్ పరికరం అమర్చుకోవాలి. ఉచిత ఇసుకను తరలించే వాహనం అని బ్యానర్ వ్రాసుకోవాలి ఎక్కువరేటు కు ఇసుక ను అమ్మకాలు జరిపినా కూడ కేసు నమోదు చేస్తామన్నారు. అలాగే అక్రమ ఇసుక రవాణాకు ట్రాక్టర్లను పంపవద్దని యజమానులకు సీఐ హెచ్చరించారు.

## ఉల్లి సాగు పై అవగాహన సదస్సు



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :**మండలంలోని చింతలచెరువు, పెద్దవంగలి, చింతలచెరువు తదితర గ్రామాలలో అత్యధికంగా ఉద్యానవన పంటలలో ఒకటైన కెపి ఉల్లి, పెద్ద బళ్లారి రకాలను రైతులు సుమారు 800ల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేశారు. అయితే గత నెలలో కురిసిన భారీ వర్షాలకు ఉల్లి పంట పోలాలలో నీరు చేరి, నిలిచి పోయి పంటలకు వైరస్ సోకి, కుళ్ళి పోయి దెబ్బతిన్నాయి. దీంతో రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రాక తీవ్రంగా నష్టపోయారు. నంద్యాల ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్ శుక్రవారం మండలంలోని చింతలచెరువు గ్రామాన్ని సందర్శించి గ్రామంలో రైతులు సాగు చేసిన ఉల్లిపంట పొలాలను, దెబ్బతిన్న పంట దిగుబడులను పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ అధక వర్షాలకు ఉల్లి పంటకు ఆశించిన తెగుళ్ళు. వైరస్ల నివారణకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఉల్లిలో ఊదా మచ్చ తెగులు, కాండపు కుళ్ళు తెగులు, రస్ట్ తెగుళ్ళ నివారణకు యూజినాల్ 3 గ్రాములు/ ఒక లీటరు నీటికి (లేదా) ప్రొపినెబ్-సైమ్యాగనిల్ 5 గ్రాములు/ఒక లీటర్ నీటికి(లేదా) డైఫెన్కొనొజోల్ 0.2 మిల్లి లీటర్లు/1 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఉల్లి పంట సాగులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు తెలిపారు. పెద్ద బళ్ళారి రకం ఉల్లి పంట సాగుచేసి నష్ట పోయిన రైతులకు కల్టివేశన్ పథకం క్రింద ఒక ఏకరానికి రూ.6,000ల పంట నష్టం ఇవ్వటానికి వివరాలు సేకరించి ప్రభుత్వ అధికారులకు పంపుతామన్నారు. ఖరీఫ్ సీజన్లో పంట నమోదు చేసుకున్న రైతులకు పీఎం కిసాన్ పథకం ద్వారా ఇన్సురేన్సు వర్తిస్తుందని ఆయన తెలిపారు. నవభారత్ ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి శావణ్ పంట సాగు విధానాలను, ప్రభుత్వ రాయితీల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐఓ సురేష్, పిఎంఎఫ్ఎంఈ డిఆర్పి ఉదయ్, విహెచ్ఎలు దేవేంద్ర, ఉమామహేశ్వరి. చింతలచెరువు, కొలుములపేట, శెట్టివీడు గ్రామాలకు చెందిన ఉల్లి రైతులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజలను విజ్ఞప్తి చేసిన నగరపాలక కమిషనర్, ఈఆర్ఓ ఎస్.రవీంద్ర బాబు**
**9,10వ తేదీల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక క్యాంపులు**
**ఓటు నమోదు, సవరణలు, తొలగింపునకు అవకాశం**
**బిఎల్వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**



**కర్నూలు, మేజర్ న్యూస్ :** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 కార్యక్రమంలో భాగంగా 9, 10 తేదీ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు నగరపాలక కమిషనర్, కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.రవీంద్ర బాబు తెలిపారు. శుక్రవారం ఆయన నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల తో,కౌన్సిల్‌హాలులో బిఎల్వోలతో వేర్వేరుగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ మాట్లా డుతూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమానికి అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. 9, 10వ తేదీల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు రోజుల పాటు బిఎల్వోలు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు నమోదు (ఫారం-6), ఓటు తొలగింపు (ఫారం-7), వివరాల మార్పునకు (ఫారం-8) దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. అనంతరం కమిషనర్ బిఎల్ఓలతో మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బిఎల్వోలు రెండు రోజుల పాటు అందుబాటులో ఉండాలని, ఎటు వంటి పొర పాట్లు లేకుండా దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. వచ్చే ఏడాది జనవరి 1 నాటికి 18 ఏళ్ళు నిండే ప్రతి ఒక్కరూ అర్హులని, జాబితాలో సవరణలు, ఓటు తొలగింపులకు సంబంధింత దరఖా స్తులు స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని ప్రజలు తమ పోలింగ్ వద్దకు వెళ్ళి సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్, ఈ ఆర్ఓ ఎస్.రవీంద్ర బాబు కోరారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓ, తహశీల్దార్ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు సుబ్బన్న, మంజుర్ బాష, వాజిద్ పాల్గొన్నారు.



సూర్య



సీఎం శ్రీశైలం పర్యటన సందర్భంగా

# పటిష్ట భద్రత ఏర్పాట్లు

- నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా
- శ్రీశైలం అడవులన్నింటిని జల్లెడ పట్టిన గ్రేహౌండ్స్, స్పెషల్ పార్టీ బలగాలు
- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు శ్రీశైల పర్యటన సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు అధి రాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు.సీఎం శ్రీశైలంలో పర్యటించనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలను ఎస్పీ స్వయంగా పర్యటించి తీసుకోవలసిన భద్రత చర్యల గురించి సంబంధిత అధికారులకు సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి శ్రీశైలం చేరుకున్నప్పటి నుండి అనగా శ్రీశైలం నందు సీ ప్లేన్ ల్యాండ్ అయ్యే ప్రదేశం (పాతాళగంగ బోటింగ్ ప్రదేశం) నుండి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దర్శించుకుని తిరిగి వెళ్లే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 523 మంది పోలీస్ అధికారులు,సిబ్బందితో, 10 స్పెషల్ పార్టీ బృందాలు 04 గ్రేహౌండ్స్ బృందాలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.పర్యటన ప్రదేశాలను వివిధ సెక్టర్లుగా విభజించి ప్రతి సెక్టార్ కు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని ఆపై డి.ఎస్.పి స్థాయి అధికారులు నియమించడం జరిగిందనీ ఎస్పీ తెలిపారు. 34 మంది బిడీ టీంల సహాయంతో డిఎఫ్ఎండీలు,హెచ్ఎఫ్ఎండీలు ఇతర పూర్తి పరికరాలతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పాతాళగంగ, శ్రీశైలం డ్యాం పరిసర ప్రాంతాల్లో 04 గ్రేహౌండ్స్,10 స్పెషల్ పార్టీ బలగాలతో శ్రీశైలం అడవులన్నింటిని జల్లెడ పట్టడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

# నల్లమల అడవిలో యథేచ్ఛగావన్యప్రాణుల వేట

– నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అటవీ అధికారులు



వన్యప్రాణుల వేట కోసం ఏర్పాటు చేసిన ఉచ్చు

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది సమీపం లోని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ కళాశాలకు కూతవేటు దూరంలో యదేచ్ఛగా వన్యప్రాణులు, అడవి జంతువుల వేట కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. మహానంది, బోయలకుంట్ల రహదారి లో ఈ అడవి జీవుల వేట కొనసాగుతుండటం ప్రతినిత్యం ఈ దారి వెంట అటవీ అధికారులు తిరుగుతున్నా వారికి కనబడకపోవడంపై ప్రజలు తమదైన శైలిలో విమర్శిస్తున్నారు. ఇటీవల కాలంలో గాంధీ విగ్రహం వద్ద పొలాల్లో ఎలుగుబంటి వన్యప్రాణుల వేటగాళ్లకు బలికావడం జరిగింది. వ్యవసాయ కళాశాల సమీపంలోని కాశిరెడ్డినాయన ఆశ్రమం వద్ద ఉన్న తెలుగు గంగ సబ్‌ఛానల్ వెంట వేటగాళ్ల ఉచ్చులను తీగల రూపంలో ఏర్పాటు చేశారు. దుప్పులు, కుందేళ్లు, అడవి పందులు ఈ ఉచ్చులకు బలైపోతుండటం జరుగుతూ ఉంటుంది. అడవి సంరక్షణ చేయాల్సిన అటవీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటంతో అడవి మూగజీవులు వేటగాళ్ల వేటకు విలవిలలాడుతూ బలైపోతున్నాయి. కొందరు ప్రజలు అడవి జంతువుల మాంసం విక్రయంలో కింది స్థాయి అటవీ అధికారులకు వాటాలు ఉన్నాయంటూ అరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా అటవీ అధికారులు వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు తీసుకుని జంతువులను వేటాడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవం



నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శుక్రవారం అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రేడియాలజీ విభాగంలో అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం రేడియాలజీ సృష్టికర్త చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేఎంసీ ప్రిన్సిపాల్ చిట్టినరసమ్మ, డాక్టర్లు రాధారాణి, హేమనళిని, శివబాలనగాంజన్, హరినాథ్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండేందుకే

# ఇళ్లు, ఆఫీసు ప్రారంభం : ఎంపీ



గోమాతకు పూజ చేస్తున్న నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలుగా గెలిపించుకున్న నా జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసేందుకే నంద్యాల జిల్లా కేంద్రంలోని బొమ్మలసత్రంలో ఇళ్లు, ఎంపీ కార్యాలయం సాదాసీదాగా శుక్రవారం అర్చకులచే పూజలు చేసి ప్రారంభించామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం తెల్లవారుజామునే ప్రత్యేక పూజలు చేసి ఇంట్లో కలియతిప్పి గృహ ప్రవేశం, కార్యాలయం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇప్పటి నుంచి జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఇళ్లు, కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చిన్న వెంకటస్వామి, వీరసింహారెడ్డి, గోరుకల్లు ఎరుకలయ్య, ప్రదీప్‌రెడ్డి, డాక్టర్ రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గృహ ప్రవేశం చేసే ముందు ఇంటికి పూజ చేస్తున్న ఎంపీ బైరెడ్డి శబరి

# పైపులైన్ల మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలి

## నగరపాలక మేయర్ బి.వై. రామయ్య



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరంలో పైపులైన్లు మరమత్తులకు గురైనప్పుడు వాటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ మేయర్ బి.వై. రామయ్య, సంబంధింత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐదు రహదారుల కూడలిలో జరుగుతున్న పైపులైన్ మరమ్మత్తు పనులను మేయర్ పరిశీలించారు. విఠల్ నగర్, విద్యానగర్, గాంధీ నగర్, మేడం కాంపౌండ్, నంద్యాల గేటు, తదితర ప్రాంతాలకు సంబంధించిన తాగునీటి పైపులైన్ గత రెండు రోజుల క్రితం మరమ్మత్తులకు గురైంది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలకు తాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడగా, శుక్రవారం సమస్య ప్రదేశాన్ని గుర్తించి, మరమ్మత్తు పనులను అధికారులు, సిబ్బంది పూర్తి చేశారు. ప్రజలకు తాగునీటి సరఫరా అంతరాయం కలగకుండా, దృష్టికి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తూ ఉండాలని సూచించారు. ఇందులో జాప్యం తగదని, మరమత్తు పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఈఈ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరికి కంటిచూపు



నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నాగేంద్రనగర్‌కు చెందిన రామేశ్వరరెడ్డి నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి ఇద్దరికి కంటిచూపునిచ్చారు. మానవతా ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ గోనూరు యుగంధర్‌శెట్టి, న్యాయవాది నాగమల్లీశ్వర్‌రెడ్డి, ఆత్మీయ కమిటీ చైర్మన్ ప్రభాకర్, పట్టన కార్యదర్శి నాగేళ్ల హరికిషన్ ఐ డొనేషన్ గురించి కుటుంబ సభ్యులకు వివరించడంతో వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మానవతా జిల్లా కన్వీనర్ మనోహర్‌రెడ్డి రామేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులు నేత్రదానం చేయడం అభినందనీయమన్నారు. ఆయన కళ్లు దానం చేయడం వల్ల మరో ఇద్దరికి కంటిచూపు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు తవ్వా వెంకటరత్నప్రసాద్, తిరుపతిసాయి, పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు, బ్లడ్ అండ్ ఐ డొనేషన్ కమిటీ చైర్మన్ రాజు, రెడ్‌క్రాస్ గిడ్డయ్య పాల్గొన్నారు.

# చింతాసురేష్‌ను కలిసిన వాల్మీకి సంఘం నాయకులు



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ కో–ఆర్డినేటర్ చింతాసురేష్ శుక్రవారం వాల్మీకి సంఘం నాయకులు నాయకులు ఆయన కార్యాలయంలో కలిశారు. వాల్మీకిబోయ ఎస్టీ పునరుద్ధరణ అంశాన్ని ఈ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశంలో సమస్యను చర్చకు తీసుకరావాలని, వాల్మీకులకు న్యాయం జరిగేలా చేయాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు తెలియజేయాలని వినతిపత్రం పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు తలారిక్రిష్ణనాయుడు, బేతంక్రిష్ణుడు, మహర్షిరమణ, మండ్ల శేఖర్, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తోంది

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మురళీక్రిష్ణ అన్నారు. విద్యుత్ ఛార్జీల సర్దుబాటు పేరుతో ప్రజలపై భారం మోపడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు శుక్రవారం నగరంలోని విద్యుత్ భవన్ ఎదుట లాంతర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మురళిక్రిష్ణ మాట్లాడతూ ప్రభుత్వం ఏర్పాటైన 5నెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజలకు చుక్కలు చూపిస్తుందన్నారు. అత్యంత దారుణంగా కరెంటు ఛార్జీల భారాన్ని మోపుతున్నారన్నారు. వెంటనే భారాన్ని తగ్గించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్‌జిలానిబాష, సుధాకర్‌బాబు, రాంపుల్లయ్యయాదవ్, దామోదరం రాధాక్రిష్ణ, బతుకన్న, ఎజార్‌అహ్మద్, ప్రమీల, వెంకటసుజాత, షేక్‌ఖాజాహుసేన్, సయ్యద్‌ఖాద్రి, మాలిక్‌బాష, సాంబశివుడు, సత్యరాజు, సుంకన్న, ప్రతాప్, ఆనంద్, కరుణమ్మ, అయ్యమ్మ, పద్మావతి పాల్గొన్నారు.



లాంతర్లతో నిరసన తెలుపుతున్న దృశ్యం